
ప్రజాశక్తి

శుక్రవారం 27 డిసెంబర్ 2024

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





శంకర్ సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి -నెల్లూరు

ప్రముఖ వ్యాపారవేత్త బూటాన్ శంకర్ క్రిస్మస్ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రేబాల గ్రామంలో సుమారు 700 మందికి భోజన ఏర్పాటు చేశారు. చలికాలం కావడంతో నిరుపేదలు, అబాగ్యులు ఇబ్బందులు గుర్తించి నెల్లూరు నగరంలోని పొదలకూరు రోడ్డు ప్రాంతంలో 300 మందికి దుప్పట్లు, ప్లేట్లు, భోజనాలు, అందజేశారు. కార్యక్రమంలో ఆయన కుమారుడు అబినందన్ , తదితరులు పాల్గొన్నారు.



సింహపురికి మెగా ప్రాజెక్టు..!

రామాయపట్నం పోర్టు సమీపంలో మెగా ప్రాజెక్టులకు కేంద్రం సానుకూలత వ్యక్తం చేసింది. సుమారు రూ.90 వేల కోట్లు పెట్టుబడితో సుమారు 5 వేల ఎకరాల్లో దీనిని నిర్మాణం చేస్తారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే సుమారు 1.20 లక్షల మందికి ఉద్యోగం, ఉపాధి లభిస్తుంది. దక్షణ భారత దేశంలో ఇంత భారీ పరిశ్రమ ఇదే. భూసేకరణ, ఇతర ఖర్చుల కోసం బిపిసిఎల్ ఇప్పటికే రూ.6100 కోట్లు కేటాయించినట్లు తెలిసింది. ఈ భారీ ప్రాజెక్టు ప్రారంభమై, పూర్తి చేస్తే నెల్లూరు జిల్లా చరిత్ర మారిపోతుంది. నిరుద్యోగం కనిపించదు. దీనిని త్వరగా పూర్తి చేయడానికి జిల్లాలోనే ప్రజాప్రతినిధులందరూ ముందుకు కదలాల్సి ఉంది. ఒకప్పుడు బిహెచ్‌సిఎల్ ప్రాజెక్టును శంకుస్థాపన చేసి వదిలేశారు...మిథానీ అల్యూమినియం ప్రాజెక్టు కోసం భూసేకరణ చేసి మౌనంగా ఉన్నారు. ఇలాంటివి కాకుండా బిపిసిఎల్ ప్రాజెక్టును పట్టాలెకిస్తారో... కాగితాలకే పరిమితం చేస్తారో చూడాలి..

- బిపిసిఎల్‌కు కేంద్రం సానుకూలత
- రూ.90వేల కోట్లు పెట్టుబడి
- 1.20 లక్షల మందికి ఉపాధి, ఉద్యోగాలు
- 5 వేల ఎకరాల్లో నిర్మాణం
- బిహెచ్‌సిఎల్, మిథానీ కథ కాకూడదు



రామాయాపట్నం పోర్టు ఏరియా..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బిపిసిఎల్) రిఫైనరీ అండ్ పెట్రో కెమికల్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేయడానికి కేంద్రం సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. రామాయపట్నం పోర్టు సమీపంలో సుమారు 5 వేల ఎకరాల్లో దీని నిర్మాణం సాగనుంది. ప్రస్తుతం వెయ్యి ఎకరాలు కావాలని అడిగినట్లు తెలిసింది. దుబాయి, ఖత్తర్, ఇరాక్, ఇరాన్ దేశాల నుంచి రామాయపట్నం పోర్టుకు ఓడల ద్వార క్రూడాయిల్ ఇక్కడకు తీసుకొస్తారు దానిని శుద్దిచేసే కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటి వరకు ఇంతటి భారీ పరిశ్రమ నార్త్ ఇండియాలోనే ఉన్నాయి. దక్షణ భారత దేశంలో బిపిసిఎల్ ఏర్పాటు చేయనున్న భారీ పరిశ్రమ ఇదే కావడం విశేషం. ఇక్కడ నుంచి పైప్‌లైన్ ద్వార ఇతర ప్రాంతాలకు తీసుకెళతారు. లారీల ద్వార దేశంలోని ఇతర ప్రాంతాలకు పంపుతారు. ఎక్కడ డిమాండ్ ఉందో అక్కడకు పెట్రోల్ తీసుకెళతారు. ఎప్పటి నుంచో ఈ ప్రాంతంలో భారీ పరిశ్రమ వస్తుందని చెబుతున్నారు. ఇప్పటికే హైదరాబాద్ నుంచి కృష్ణపట్నం పోర్టు వరకు భారీ పైప్‌లైన్ నిర్మాణం జరుగుతోంది. ఇటీవల పార్లమెంట్‌లో కేంద్ర మంత్రులు ఈ ప్రాజెక్టు గురించి ప్రకటన చేశారు. సుమారు 90 వేల కోట్లతో దీనిని ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. విభజన చట్టంలోనే ఆయిల్ రిఫైనరీ ప్రాజెక్టు ఏర్పాటు చేస్తామని ప్రకటన చేశారు.

భారీగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు..!

రామాయపట్నం వద్ద బిపిసిఎల్ ప్రాజెక్టు నిర్మాణం జరిగే ఉపాధి, ఉద్యోగ అవకాశాలు దిగులుండదు. సుమారు 1.20 లక్షల మందికి ఉపాధి, ఉద్యోగంతోపాటు, పరోక్షంగా అవకాశాలు దక్కుతాయని తెలుస్తోంది.కేవలం ఈ ప్రాజెక్టు కాకుండా దానికి అనుబందంగానూ మరో రూ.25 వేల కోట్లు విలువైన పరిశ్రమలు ఏర్పాటు చేసే అవకాశాలున్నాయి. పెట్రోకెమికల్ ప్లాంట్, లూబ్రికెంట్ మ్యాను ఫ్యాక్చరింగ్ ప్లాంట్, ఫ్యుయల్ అడిటివ్స్, వ్యాక్స్ ప్రొడక్షన్, ఆఫాల్ట్ ప్రొడక్షన్, సల్ఫర్ రికవరీ ప్లాంట్, కెటలిస్ట్ మానుఫ్యాక్చరింగ్, రిఫైనరీ మెయింటెనెన్స్ సర్వీస్, ఇన్‌స్ట్రుమెంటేషన్ అండ్ కంట్రోల్ సిస్టమ్స్, ఎన్విరాన్‌మెంటల్ సర్వీస్, ట్యాంక్ మానుఫ్యాక్చరింగ్, పైప్ మానుఫ్యాక్చరింగ్, వాల్వ్ మానుఫ్యాక్చరింగ్, ఇన్సులేషన్ అండ్ రిఫ్రాక్టరీ సర్వీస్, లాజిస్టిక్ అండ్ ట్రాన్స్‌పోర్టేషన్ వంటి 15 అనుబంధ పరిశ్రమలు ఏర్పడి లక్షలాది మందికి ఉపాధి కలుగుతుంది. .ఇప్పటికే జిల్లాలోని సెజ్‌లున్నా పరిశ్రమలు రాలేదు. ఉద్యోగం, ఉపాధి లభించక అనేక మంది నిరుద్యోగ యువత నిరాశపడుతున్నారు. ఇదిగో, అదిగో అంటూ కాలం గడుపుతున్నారు. కృష్ణపట్నం పోర్టు ఉన్నప్పటికీ భారీ పరిశ్రమ ఒక్కటీ రాలేదు. ఈ ప్రాజెక్టు పట్టాలెక్కితే మాత్రం నెల్లూరు జిల్లా రాజకీయ, ఆర్థిక, సామాజిక స్థితిగతులు పూర్తిగా మారిపోతాయి. ఇప్పటి వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీనిపై మాట్లాడుతున్నాయి. దీనిని వేగంగా అమలు చేయాలంటే జిల్లాలోని ఎంపి, మంత్రులు, ఎంఎల్ఎలు కలిసి, కదిలితే మంచి ఫలితాలు వస్తాయి..

బిహెచ్‌సిఎల్...మిథానీలా కాకుడదు..!

నెల్లూరు జిల్లాలో పారిశ్రామికాభివృద్ది వేగంగా సాగుతుందని చెప్పడమే తప్ప ఆచరణలో ముందుకు సాగడం లేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రధాని మన్మోహన్ సింగ్ వెంకటగిరి సమీపంలో రూ.20 వేల కోట్లతో బిహెచ్‌సిఎల్‌కు శంకుస్థాపన చేశారు. ఎందరికో ఉద్యోగం, ఉపాధి లభిస్తుందని ఆశపడ్డారు. బిజెపి అధికారంలోకి వచ్చాక దానిని పక్కనపడేశారు. వెంకయ్యానాయుడు కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో మిథానీ అల్యూమినియం ఫ్యాక్టరీ రూ.3 వేల కోట్లతో ఏర్పాటు చేస్తున్నామని భూ సేకరణ చేశారు. ఇప్పటికీ అతీగతి లేదు. వస్తుందో రాదో కూడా తెలియడం లేదు. సెజ్‌లు, పోర్టు ఉన్న అక్కడా పరిశ్రమల ఊసే లేదు. ప్రస్తుతం వస్తుందని చెబుతోన్న బిపిసిఎల్ కంపెనీ త్వరగా శంకుస్థాపన చేసి, పనులు వేగవంతం చేస్తే మరో ఐదేళ్లకు పూర్తయ్యే అవకాశం ఉంది. ఇందుకోసం ప్రభుత్వాలు కృషి చేయాల్సి ఉంది. కేంద్రం ప్రకటనతో నిరుద్యోగ యువతలో నూతన ఆశలు చిగురిస్తున్నాయి..

'జికా' వైరస్ రిపోర్టు నెగెటివ్ :డిఎంహెచ్ఓ



డిఎంహెచ్ఓ సుజాత

ప్రజాశక్తి-నెల్లూరు :మర్రిపాడు మండలం, వెంకట రామాపురం గ్రామంలో బద్దల సుబ్బరాయుడు (5) బాలుడి జికా వైరస్‌తో బాధపడుతున్నాడా లేదా అని నిర్ధారణ చేసుకోనేందుకు వైద్య ఆరోగ్య శాఖ రక్తనమూనాలు సేకరించి పూణె లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ ల్యాబ్ కు పంపించిన విషయం తెలిసిందే. అక్కడ ఆ శాంపిల్స్ పరీక్ష చేయగా "జికా వైరస్" నెగెటివ్ గా నిర్ధారణ అయినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి వి.సుజాత గురువారం వెల్లడించారు. బద్దల సుబ్బరాయుడు ఈ నెల 14వ తేదిన జ్వరంతో బాధపడుతూ వైద్యసేవల నిమిత్తం నారాయణ వైద్యశాలలో చేరారన్నారు. నారాయణ వైద్యశాల యాజమాన్యం ఆ బాలుడు నుంచి శాంపిల్ తీసి ముంబైలోని "ఓజిలస్ ల్యాబ్" కి పంపి పరీక్ష చేయగా, సదరు ల్యాబ్ వారు బాలుడు కి "జికా వైరస్" పాజిటివ్‌గా నిర్ధారిస్తూ 16న రిపోర్టు అందజేసిం దన్నారు. అనంతరం ఆ బాలుడుని మెరుగైన చికిత్స కొరకు చెన్నై లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ చైల్డ్ హెల్త్ ఆస్పత్రిలో చేర్పినట్లు తెలిపారు. డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ప్రివెంటివ్ మెడిసిన్, చెన్నై వారి ఆధ్వర్యంలో స్టేట్ పబ్లిక్ హెల్త్ లాబరేటరీ వారు 19న బాలుడు బద్దల సుబ్బరాయుడు, తండ్రి నాగరాజు, తల్లి కల్యాణి లకు, ఆ గ్రామంలో మరి కొంత మంది అనుమానితు నుంచి శాంపిల్స్ తీసి పరీక్ష చేయగా "జికా వైరస్" నెగెటివ్ గా నిర్ధారణ అయినట్లు సంబంధిత అధికారులు వెల్లడించినట్లు తెలిపారు. చెన్నై లోని ఇన్సిట్యూట్ ఆఫ్ చైల్డ్ హెల్త్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు బద్దల సుబ్బరాయుడు ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు జికా వైరస్‌పై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

డిఎంహెచ్ఒకు అభినందనలు

నూతనంగా బాధ్యతలు చేపట్టిన డిఎంహెచ్ఒను డాక్టర్ వి.సుజాతను మర్యాద పూర్వకంగా ఎపి హంస (ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్) నాయకులు కలిశారు. గురువారం ఆమె కార్యాలయంలో ఏపీ హంస (ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్) జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు జిల్లా సెక్రెటరీ కమల్ కిరణ్ కలిసి అభినందనలు తెలిపారు. అడిషనల్ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఖాదరవల్లి, కందుకూరు డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ ప్రియంవధ, ఎపి హంస జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ నారాయణ రాజు, జిల్లా పబ్లిసిటీ సెక్రటరీ శేషగిరిరావు ఉన్నారు.

ముసురుతో ఇక్కట్లు..

ప్రజాశక్తి - గుడ్లూరు రూరల్ :బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా గురువారం గుడ్లూరు మండలంలోని చెమిదిదపాడు .పొట్లూరు. పాజర్ల. తేట్టు. చేవూరు. బసిరెడ్డి పాలెం. చెంచురెడ్డి పాలెం. పూరేటిపల్లి. దారకనిపాడు. రాళ్లపాడు. మొగుల్లూరు, చిన్న లాటరిఎ .పెద్దలాటారిపి. గ్రామాల్లో చిరుజల్లులు పడ్డాయి.ఈదురు గాలులతో ఉదయం నుంచి వాతావరణం కారు మబ్బులతో నిండుకున్నాయి. ముసురు వాన కారణంగా పత్తి రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవలే వత్తిన పత్తి విత్తనాలు మెలకెత్తుతాయా లేదా ఆందోళన వారిలో నెలకొంది. ఈ ముసురు మరికొన్ని రోజులు ఉంటే పత్తి సాగుపై తీవ్ర ప్రభావం చూపుతుందని చెబుతున్నారు. పొగ మొక్కల సాగులోనూ ఇటీవల కలుపుతీత పనులు ముగిశాయి. ఈ చిరు జల్లులకు మళ్లీ కలుపు మొక్కలు పెరిగితే పంట ఏపుగా పెరిగే అవకాశం లేదని చెబుతున్నారు. డిసెంబర్ నెల ముగుస్తున్నా వర్షాలు వీడకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు

గుడ్లూరు : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా గత రెండు రోజులుగా ముసురు పట్టింది. గురువారం మధ్యాహ్నం నుంచి ఎడితెరప లేకుండా జోరుగా వర్షం కురిసింది. చెరువులకి పూర్తిస్థాయిలో నీరు వచ్చే అవకాశముందని రైతులు చెబుతున్నారు.అయితే ఇటీవల మెట్ట పొలాల్లో వేసిన పత్తి విత్తనాలు మొలకెత్తకుండా పోయే అవకాశముందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

నెల్లూరు రూపు రేఖలు మారిపోతాయి : వేమిరెడ్డి



ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని రామాయపట్నం సమీపంలో 95 వేల కోట్ల పెట్టుబడితో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్(బిపిసిఎల్) రిఫైనరీ అండ్ పెట్రో కెమికల్ కాంప్లెక్స్ కంపెనీ ఏర్పాటు కానుండటం చాలా సంతోషకర విషయమని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. బీపీసీఎల్ కంపెనీ ఏర్పాటు కానుండటం జిల్లా ప్రజలకు ఎంతో గర్వకారణమని, పారిశ్రామికంగా జిల్లా స్వరూపం పూర్తిగా మారిపోతుందని వివరించారు. తాను ఎంపీగా ప్రాతినిథ్యం వహిస్తున్న నెల్లూరు జిల్లాలో, తన హయాంలో ఇంత భారీ పరిశ్రమ ఏర్పాటు కావడం చాలా గర్వకారణంగా ఉందని చెప్పారు. మెగా పరిశ్రమ ఏర్పాటుకు కృషిచేసిన సిఎం నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

తూము సమస్యను పరిష్కరించండి : బుర్రా

ప్రజాశక్తి - లింగసముద్రం :రాళ్లపాడు ప్రాజెక్టు కుడి కాలువ తూములో ఏర్పడిన సమస్యను తక్షణమే పరిష్కరించి రైతులకు ఇబ్బందు లేకుండా నీటిని అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని వైసిపి కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన రాళ్లపాడు ప్రాజెక్టు వద్దకు వచ్చి తూమును పరిశీలించారు. అక్కడ జరుగుతున్న పనులు గురించి గేటును తొలగించే విధంగా తీసుకుంటున్న చర్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారుఆయన మాట్లాడుతూ సమస్య ఏర్పడి 20 రోజులు గడుస్తున్న సమస్యను పరిష్కరించడంలో అధికారులు పాలకులు విఫలమయ్యారని విమర్శించారు.ఎడమ కాలువ పనులను త్వరితగతిన పూర్తిచేసి ఆయకట్టు స్థిరీకరించాలన్నారు. మండల పరిషత్ అధ్యక్షులు పెన్నా కష్ణయ్య, వైసిపి నాయకులు తోకల కొండయ్య, గణేశం గంగిరెడ్డి,మాజీ సర్పంచ్ నోటి వెంకటేశ్వర రెడ్డి, చీమల శ్రీనివాసులు యాదవ్, వంకాయలపాటి వెంకటేశ్వర్లు, ఉండేలా ఆదినారాయణ రెడ్డి ఉన్నారు.



మాట్లాడుతున్న 'బుర్రా'


పలుచోట్ల 'పొలం పిలుస్తోంది'..

ప్రజాశక్తి - గుడ్లూరు రూరల్ : గుడ్లూరు మండలంలోని దారకనిపాడు, బసిరెడ్డిపాలెం (చెంచిరెడ్డిపాలెం) రైతు సేవా కేంద్రాల పరిదిలోని గ్రామాల్లో మండల వ్యవ సాయ అధికారి బి. రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. రైతులకు పలు సూచనలు చేశారు. వర్షాల నేపథ్యంలో పంటల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.గ్రామ సర్పంచులు, నాయకులు ,రైతులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

నెల్లూరు :గిరిజన గురుకుల పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ అధ్యక్షుడు పులి చెంచయ్య ఆధ్వర్యంలో ఉచితంగా పదవ తరగతి స్టడీ మెటీరియల్ అందజేశారు. ముఖ్యఅతిథిగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి పరిమళ హాజరయ్యారు. స్టడీ మెటీరియల్ ఉందని దానిని ఉచితంగా విద్యార్థులకు అందిస్తున్న ఎన్ టీ ఎఫ్ నాయకులకు ఆమె అభినందనలు తెలిపారు. నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ అధ్యక్షుడు పులి చెంచయ్య మాట్లాడారు. జిల్లా చైర్మన్ దాసరి పోలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమరగిరి దయాకర్, కోశాధికారి యాకసిరి లోక సాయి, యూత్ సెక్రెటరీ పంతంగి శ్రీనివాసులు, సిహెచ్ వెంకటరమణయ్య, హెచ్ ఎం. విజయలక్ష్మి పాల్గొన్నారు

గుడ్లూరు : ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు గుడ్లూరు మండల యుటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో 200 మంది విద్యార్థులకు గురువారం మెటీరియల్ పంపిణీ చేశారు. మార్చిలో జరిగే పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షిస్తూ వీటిని అందజేసినట్లు యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి మకిన్ రమేష్ తెలిపారు. కావలి ఎస్పైగా పనిచేస్తున్న ఎస్ సుమన్ గణిత శాస్త్ర ఉపాధ్యాయులు గొర్రెపాటి వెంకటేశ్వర్లు సాదు శ్రీనివాసులు వారి సహకారంతో మెటీరియల్ అందజేసినట్లుతెలిపారు.



గుడ్లూరులో..

యుటిఎఫ్ నాయకులు 'బత్తిన' మృతి

సిపిఎం సంతాపం

ప్రజాశకి-కందుకూరు :పట్టణానికి సీనియర్ యుటిఎఫ్ నేత బత్తిన వెంకట రమణయ్య (82)అనారోగ్యంతో గురువారం మృతిచెందారు.ఆయన భౌతిక కాయాన్ని సిపిఎం నాయకులు సందర్శించి నివాళు లర్పించారు. సిపిఎం సీనియర్ నాయకులు ముప్పరాజు కోటయ్య మాట్లాడుతూ వెంకట రమణయ్య మృతి యుటిఎఫ్ ఉద్యమానికి తీరని లోటన్నారు. రమణయ్య యుటిఎఫ్ ఉద్యమాన్ని బలోపేతం చేయడం కోసం ఎంతో కషి చేశారన్నారు. పిడిఎఫ్ అభ్యర్థులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన సందర్భంలో వారి గెలుపు కోసం రాజకీయాలకు అతీతంగా పనిచేశారన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని సిపిఎం ప్రకటించింది. నివాళులర్పించిన వారిలో సిపిఎం కందుకూరు, గుడ్లూరు, ఉలవపాడు, కార్యదర్శులు, ఎస్ ఎ గౌస్, జి వెంకటేశ్వర్లు, జి వి బి కుమార్, సిపిఎం నాయకులు సాదు పవన్ కుమార్, డి ఎం రాయుడు ఉన్నారు.



'బత్తిన' భౌతికకాయానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం

నేడు పోరుబాట

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ :కూటమి ప్రభుత్వం ప్రజలపై మోపిన విద్యుత్ భారాలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ నేడు వైసిపి ఆధ్వర్యంలో పోరుబాట" కార్యక్రమం కందుకూరులో జరగనుంది. ఈ కార్యక్రమానికి మండలం నుంచి అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు తరలివెళ్లేందుకు సిద్ధమవుతున్నారని ఆ పార్టీ మండల నాయకులు వెల్లడించారు.

కార్మికుల సమస్యలకు పరిష్కారం చూపాలి..

ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్

ప్రజాశక్తి-నెల్లూరు :మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని, గత ఏడాది డిసెంబరులో 17 రోజుల పాటు సమ్మె చేసిన సమయంలో గత ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలని, ఒప్పందాల అమలుకు జిఒలు విడుదల చేయాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నగర కమిటీ డిమాండ్ చేసింది. గురువారం నగర పాలక సంస్థ కార్యాలయం ఎదుట ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నగర కమిటీ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా కార్పొరేషన్ కార్యాలయం ఎదుట నిరసన ధర్నా చేపట్టారు. సమస్యల పరిష్కరించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నగర గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి కె.పెంచల నరసయ్య మాట్లాడారు. రాష్ట్రంలో గత డిసెంబర్ 26వ తేదీన నుంచి 17 రోజులపాటు సమ్మె చేసి గత ప్రభుత్వ హయాంలో అనేక రకాల ఒప్పందాలను సమ్మె సందర్భంగా చేసుకున్నట్లు తెలిపారు. కొన్ని ఒప్పందాలపై ఆర్థిక శాఖ అనుమతి కోసం ఫైల్ పంపగా కూటమి ప్రభుత్వం వాటిని వెనక్కి తెప్పించే చర్యలకు పూనుకోవడం సరికాదన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్న ప్రభుత్వంగానే భావించాలని, గతంలో వైసిపి అధికారంలో ఉన్నప్పుడు చేసుకున్న ఒప్పందాలు కదా అని ఇప్పుడు కూటమి ప్రభుత్వం అమలు చేయకుండా సరికాదన్నారు. తక్షణమే చేసుకున్న ఒప్పందాల అమలుకు జీవోలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ కార్మికులకు స్కిల్ సెమీ స్కిల్డ్ జీతాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించేంతవరకు దశలు వారీ ద్యుమం చేపడతామని హెచ్చరించారు. అనంతరం నగరపాలక సంస్థ మేయర్ పొట్లూరి స్రవంతి కమిషనర్ సూర్య తేజ లకు వినతి పత్రం సమర్పించి సమస్యలను వివరించారు. పరిష్కరించేందుకు తగు చర్యలు చేపడతామని కార్మిక సంఘం నాయకులకు వారు హామీని ఇచ్చారు యూనియన్ నాయకులు లోకేష్,ఎం అశోక్,మట్టిపాటి శ్రీనివాసులు, దేశమూర్తి, బాలు,మనోజ్,జయకుమార్, వజ్రమ్మ, భాగ్యమ్మ,కామాక్షమ్మ, కొండమ్మ సలోమి ఉన్నారు.



కమిషనర్‌తో చర్చిస్తున్న నాయకులు

రాళ్లపాడు జలాశయంపై రాజకీయ మంటలు

అధికార, ప్రతిపక్షాల పరస్పర ఆరోపణలు

ప్రజాశక్తి-కందుకూరు :రాళ్లపాడు జలాశయం వద్ద ఇటీవల జరిగిన పరిణామాలపై నేతలు రాజకీయ మంటలు రాజేస్తున్నారు. జలాశయ సమస్యను సాకుగా చూపి తమ రాజకీయ ప్రయోజనాలను నెరవేర్చు కోవాలన ుకుంటున్నారు. రాళ్లపాడు జలాశయం కుడి కాలువ గేటు సమస్య ఇందుకు వేదిక అయింది. కుడి కాలువ స్టాల్ లాగ్ గేటు దాదాపు మూడు వారాల కిందట నీటిలో కూడుకుపోయిన విషయం తెలిసిందే. సాంకేతిక నిపుణుల సైతం సమస్యను పరిష్కరిం చలేకపోయారు .చాలీచాలని నీటితో రైతులు ఇక్కట్లు పడుతున్నారు. ఈ నేపథ్యంలో కందుకూరు నియోజకవర్గం వైసిపి ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ గురువారం జలాశయం వద్దకు వెళ్లారు. నీటిలో కూరుకుపోయిన గేటును పరిశీలించారు.అక్కడ రైతులతో మాట్లాడారు. అనంతరం ఆయన కందుకూరులో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు స్వార్థ ప్రయోజనాల వల్లనే గేటు కురుకుపోయిం దన్నారు. ప్రాజెక్టులో పెంచుతున్న చాపల వ్యాపారంలో ఇంటూరికి అనధికారికంగా 50శాతం భాగస్వామ్యం ఉందని బుర్రా ఆరోపించారు. జలాశయంలో నీరు తగ్గితే చాపల పెరుగుదల సన్న గిల్లుతుందని,. నెలరోజుల పాటు జలాశయంలో నిండుగా నీరు ఉంటే చేపలు బాగా పెరుగుతాయన్న ఉద్దేశ్యంతో శాసనసభ్యుడు కుడికాలువ గేటును ఊడ గొట్టాడని బుర్రా ఆరోపిం చారు.. ఎంఎల్ఎ అర్ధరాత్రి వేళ జలాశయం వద్దకు వెళ్లి గేటును కులగొట్టించారని తనకు నాకు చాలా మంది చెప్పారని చెప్పారు. దీనిపై . దీంతో ఆగ్రహం చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు బుధవారం సాయంత్రం కందుకూరులో విలేకర్ల సమావేశం నిర్వహించారు.

ఇలాంటి అవాకులు..చవాకులు మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదు..ఖబర్దార్ అంటూ గుడ్లూరు మండల టిడిపి అధ్యక్షుడు జనిగర్లల నాగరాజు బుర్రాని హెచ్చరించారు. కనిగిరి నియోజకవర్గం నుంచి ఆరేడు నెలల క్రిందట వలస వచ్చిన బుర్రాకు రాళ్లపాడు ప్రాజెక్టు గురించి ఏమి తెలుసు ప్రశ్నించారు. విషయం గత వైసిపి ప్రభుత్వ హయాంలో దాదాపు కోటి రూపాయలు రాళ్లపాడు ప్రాజెక్టుకు నిధులు వస్తే ఆ పార్టీ నాయకులు దుర్వినియోగం చేశారని నాగరాజు ఆరోపించారు ఇంకా కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు ,కందుకూరు మండల పార్టీ అధ్యక్షుడు నార్నే రోశయ్య ,ఓలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీ నరసింహ విలేకర్ల సమావేశంలో బుర్రాపై ఫైర్ అయ్యారు. ఇలా పరస్పర ఆరోపణల తో రాళ్లపాడు జలాశయం సమస్య రాజకీయంగా దుమారం రేపింది.



మీడియాతో మాట్లాడుతున్న టిడిపి నాయకులు



మాట్లాడుతున్న బుర్రా మధుసూదన్ యాదవ్

1994 నుంచి వివాదాస్పదమే..

వాస్తవానికి 1994 నుంచి రాళ్లపాడు జలాశయంలో చేపల పెంపకం రాజకీయంగా వివాదాస్పదం అవు తూనే ఉంది. వాస్తవానికి జలాశయంలో చేపల పెంపకం హక్కు మత్స్యశాఖ లింగసముద్రం మండలంలోని పెద్దపవని మత్స్యకారుల సొసైటీకి ఇచ్చింది. ఆ సొసైటీలో పెద్దపవని, చిన్నపవని, చీమల పెంట ,మొగిలిచర్ల తదితర గ్రామాల మత్స్యకారుల సభ్యులు. అయితే ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకులు మత్స్యకారుల సొసైటీకి కొద్ది మొత్తం డబ్బులు ఇచ్చి తామే జలా శయంలో అనధికారికంగా చేపలు పెంచుకుంటున్నారు. చేపల ఆదాయం కోట్ల రూపాయల్లో ఉంటుంది మరీ. దాదాపు మూడు దశాబ్దాలుగా జలాశయంలో ఈ మత్స్య భాగోతమే కొనసాగుతూనే ఉంది.

ఎంఎల్ఎను కలిసిన నీటి సంఘాల అధ్యక్షులు

ప్రజాశక్తి-కందుకూరు :ఇటీవల సాగునీటి ఎన్నికల్లో గెలుపొందిన రాళ్లపాడు ప్రాజెక్టు ఆయకట్టు సంఘం అధ్యక్షులుగా ఏలూరి వెంకటేశ్వర్లు, పలుకూరు చెరువు సాగునీటి సంఘం అధ్యక్షులుగా కూనం సుబ్బారెడ్డి ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావును గురువారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎంఎల్‌ను వారు సత్కరించారు. నార్నె రోశయ్య, బొద్దులూరి కొండల రావు, సోంపల్లి మనోహర్, ఉమ్మనేని సుబ్బారావు ఉన్నారు.

పది మందిని కరిచిన కుక్క

ప్రజాశక్తి-కందుకూరు

పట్టణంలో ఒకే రోజు పది మందిని కుక్క కరిచంది.గురువారం జనార్ధన్ స్వామి టెంపుల్ , బందావనం కాలనీలో ఒక కుక్క మొత్తం 10 మందిని కరిసింది. అందరూ కందుకూరు గవర్నమెంట్ హాస్పిటల్ లో చేరారు. దీనిపై సంభదిత అధికారులు చొరవ తీసుకొని ప్రజలను కుక్కల బారి నుంచి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు..

3న చేపల చెరువుకు వేలం

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ :ఏలూరుపాడు గ్రామపంచాయతీలోని మంగళిగుంటకు 2024-25 సంవత్సరానికి సంబంధించి చేపల చెరువు వేలంపాట జనవరి 3న జరగనుంది. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శి పి ప్రసాద్ తెలిపారు. వేలంలో పాల్గొనే వారు రూ. 1000 రుసు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.

సిపిఐ శతాబ్ది ఉత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు :సిపిఐ శతజయంతి ఉత్సవాలు , సిపిఐ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలు గురువారం ఘనంగా నిర్వహించారు. సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ సెంటర్ నుండి, వీఆర్సీ మీదుగా, ట్రంక్ రోడ్డు నుంచి సిపిఐ జిల్లా కార్యాలయం సంతపేట వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. సిపిఐ నగర కార్యదర్శి అరిగెల సాయిమాట్లాడారు. సిపిఐ జెండాను జిల్లా కార్యాలయం వద్ద సిపిఐ సీనియర్ నాయ కులు వి రామరాజు ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి అంకయ్య, యాట శ్రీనివాసులు, ఏఐటీ యూసీ జిల్లా అధ్యక్షులు పి జలాని ఖాన్, ఆ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు ఉన్నారు.



ప్రజాశక్తి-కందుకూరు :భారత గడ్డపై సిపిఐకి పోరాటల చరిత్ర ఉందని ఆ పార్టీ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు రావుల వెంకయ్య పేర్కొన్నారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా కందుకూరులో ప్రదర్శన చేపట్టారు. అనంతరం బహిరంగ సభ జరిగింది. వెంకయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి. మాలకొండయ్య మాట్లాడారు. నాయకులు బూసి సురేష్ బాబు, ఆ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు ఉన్నారు.

'ఆధార్' నమోదు శిబిరాలు

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లాలోని అనాధ ఆశ్రమాలల్లోని చిన్నారులకు ఆధార్ కార్డులు పంపిణీ చేయాలని కలెక్టరు ఒ.ఆనంద్ ఆదేశాల మేరకు వాత్సల్య చిల్డ్రన్స్ హోమ్‌లోని అనాధ పిల్లలకు ఆధార్ కార్డు నమోదు శిబిరం నిర్వహించారు. గురువారం జిల్లా బాలల సంరక్షణ విభాగం బి.సురేష్, ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ పర్మిళ సూచనల మేరకు ఈ శిబిరం ఏర్పాటు చేశారు. ఇన్‌ఛార్జి ప్రాజెక్టు ఆఫీసర్ సుమలత, ఐటిడిఏ కలెక్టరేట్ ఆధార్ సెంటర్ ఆపరేటర్ ఎస్‌కె సాల్మన్, ఆశ్రమ సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.

డిఎంహెచ్ఒకు అభినందనలు

ప్రజాశక్తి-నెల్లూరు :డిఎంహెచ్ఒగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ వి.సుజాతను గురువారం, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సత్కరించి, అభినందనలు తెలిపారు. పి హెచ్ పి జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ మాట్లాడారు. అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ ఖాదర్ వలీ, పీ.హెచ్.పీ అసోసియేషన్ జిల్లా నాయకులు గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, నరసాపురం ప్రసాద్, చిట్లూరు వీరయ్య, ఎన్ మాలిని ఉన్నారు.

వధూవరులకు ఆశీర్వాదం

ప్రజాశక్తి-కందుకూరు పట్టణంలోని ఎస్‌విఎస్ కళ్యాణ మండపంలో బుధవారం రాత్రి టిడిపి నాయకుడు ఉన్నం వీరాస్వామి కుమారుడు వివాహం జరిగింది. ఎంఎల్ఎ ఇంటూరి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కందుకూరు మండల పార్టీ అధ్యక్షుడు నార్నె రోశయ్య, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు ఉన్నారు.

ఖోఖో జట్టుకు విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి-కందుకూరు :ఈ నెల 23న పొదిలి శ్రీ వివేకానంద ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజ్ లో నిర్వహించిన ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఖో ఖో టీమ్‌కు కందుకూరు విద్యార్థిని ఎంపికైంది. బిఆర్ అక్స్‌ఫర్ట్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో నడపబడుతున్న శ్రీ వివేక డిగ్రీ కాలేజీ కి చెందిన ఫస్ట్ ఇయర్ బీకాం స్టూడెంట్ వి స్వాతి డిసెంబర్ 28 నుంచి 31 వరకు కాలికట్ లో జరగబోతున్న సౌత్ జోన్ ఖో ఖో పోటీలలో ఆంధ్ర కేసరి యూనివర్సిటీ తరపున ఆడబోతున్నట్లుగా ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు తెలిపారు. ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ బాల భాస్కర రావు నరేంద్రబాబు , ఫిజికల్ డైరెక్టర్ వేణుగోపాల రెడ్డి అభినందించారు.

జిజిహెచ్‌లో డిఎంహెచ్ఓ తనిఖీ

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ వి. సుజాత తన కార్యాలయంలోని వివిధ విభాగాలను తనిఖీ చేశారు. ఆయా విభాగాల లో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది వివరాలు వారు పర్యవేక్షిస్తున్న కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వి. సుజాత మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలని వారు అమలు చేస్తున్న కార్యక్రమాల్లో లక్ష్యాలు నూరు శాతం సాధించాలని ఆదేశించారు.

ఆశ్రమంలో జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరుకు చెందిన ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు పుట్టినరోజు సందర్భంగా శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ గురువారం ఆదరణ అనాధ వద్ధాశ్రమంలో ఉన్న వారి మధ్య కేక్ కట్ చేశారు. వారికి మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. శ్రీరామ సాయి బాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవాహ్రదయ శ్రీ రవ్వా శ్రీనివాసులు మాట్లాడారు.

జికా వైరస్ లేదని తేల్చిన వైద్యాధికారులు ..

ప్రజాశక్తి మర్రిపాడు:,మండలంలోని వెంకటాపురంలో ఇటీవల కలకలం రేపిన జికా వైరస్ లేదని జిల్లా వైద్యాధికారుల చెప్పారని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ గోపినాథ్ మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజుల క్రితం ఆరేళ్ల బాలుడికి జికా వైరస్ లక్షణాలు ఉన్నాయని అనుమానంతో చెన్నయ్‌కు తరలించారు.దీంతో ఒక్క సారిగా ఉలిక్కి పడ్డ జిల్లా వైద్యశాఖ బాలుడితో సహా మరో 22 మంది గ్రామస్థుల బ్లడ్ శాంపిల్స్ తీసుకొని పరీక్షలు కోసం పూణే ల్యాబ్ కు పంపగా ల్యాబ్ పరీక్షల్లో 22 మందికి నెగిటివ్ రావడంతో ఎవరికి జికా వైరస్ లేదని పూణే ఇన్స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ ఎన్ఐవి సంస్థ వెల్లడించిందన్నారు. జికా వైరస్ వదంతులతో మండల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వెంకటాపురం గ్రామస్తులకు కూడా జికా వైరస్ లేదని అధికారులు తెలియజేయడంతో ఊపిరి పీల్చుకున్నారు. అంతేకాకుండా ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమలు దరి చేరకుండా జాగ్రత్తలు పాటించాలనివైద్యాధికారి కోరారు.


మాట్లాడుతున్న డాక్టర్ గోపినాథ్

వర్మీ కంపోస్టు తయారీపై శిక్షణ

ప్రజాశక్తి-మర్రిపాడు:.నేలను సహజ పద్ధతిలో సారవంతం చేయడంలో వానపాములు ముఖ్య పాత్ర పోషిస్తాయని కెవికె శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి తెలియజేశారు.అందుకే రైతులకు సహజ మిత్రులుగా వానపాములను చెప్పవచ్చున్నారు.సహజంగా తేమగల నేలల్లో వానపాములు బొరియలు చేసుకుని భూమిలోని సేంద్రియ వ్యర్థాలను ఆహారంగా తీసుకుని సారవంతమైన మట్టిని విసర్జిస్తాయి. ఈ విసర్జిత పదార్థాన్ని వర్మీ కంపోస్ట్ అంటారు. ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం కషి విజ్ఞాన కేంద్రంలో వర్మికంపోస్టు తయారీపై గురువారం రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు . తడి చెత్త ద్వారా వానపాములతో ఎరువులు తయారు చేయు విధానంపై ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు.

షామియానా బహూకరణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ :పట్టణంలోని గురుకుల పాఠశాలకు బిఎస్ ఆర్ హాస్పిటల్ అధినేత్రి డాక్టర్ షకీలా మనువరాలు, డాక్టర్ బిఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొమ్మిరెడ్డి తారక్ నాథ్ రెడ్డి కుమార్తె శ్రేణ జన్మదినం సందర్భంగా రూ.60వేలు విలువ చేసే షామియానాను బహూకరించారు. ఈ సందర్భంగా చిన్నారి శ్రేణ గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలసి కేక్ కట్ చేసి అందరికి కేక్, చాక్లెట్లు అందచేసి జన్మదిన శుభాకాంక్షలను అందుకున్నారు. అనంతరం వార్డెన్ కామేశ్వరి మాట్లాడుతూ డాక్టర్ బిఎస్ఆర్ ఫౌండేషన్ వారు ప్రతి సంవత్సరం శ్రేణ పుట్టిన రోజు సందర్భంగా తమ గురుకుల పాఠశాలకు అవసరమైన వాటిని ఇస్తూ ఉంటారని తెలిపారు.

అన్నా క్యాంటీన్ పరిశీలన

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్:పట్టణంలోని ఎన్డీఏ ప్రభుత్వం నూతనంగా పున ప్రారంభించిన అన్నా క్యాంటీన్‌ను గురువారం ఆత్మకూరు పట్టణ టీడీపీ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి పరిశీలించారు.అక్కడ ఉన్నటువంటి ప్రజలను ఆహార నాణ్యతను అడిగి తెలుసుకుంటూ, ఆహారం ఎప్పుడు రుచిగా, శుచిగా శుభ్రతగా, ఉండాలంటూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవా లంటూ క్యాంటీన్ ఆవరణ పరిశుభ్రంగా ఉంచుకోవాలంటు,పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు హయత్ భాషా, అన్నా క్యాంటీన్ సూపర్వైజర్ బెల్లంకొండ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వాలి

ప్రజాశక్తి-ఉదయగిరి: విద్యార్థులకు సంయుక్త, ద్విత్వ, ఒత్తు పదాలను పలకడమే కాక గుర్తించి వ్రాసే విధంగా తర్ఫీదు ఇవ్వాలని మండల విద్యాశాఖ అధికారి 1 షేక్ మస్తాన్ వలి పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సర్వారాబాద్, నేలటూరు పాఠశాలలను ఆయన ఆకస్మిక తనిఖీ చేసి నేలటూరు పాఠశాల లోని విద్యార్థుల తెలుగు విషయ సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తెలుగు అక్షరాలను మాత్రమే గుర్తు పడుతూ రాస్తున్నారని వారు సంయుక్త పదాలు, ద్విత్వ, ఒత్తు పదాలను కూడా గుర్తుపట్టి రాసే విధంగా అవగాహన కల్పించి సరైన తర్ఫీదు ఇస్తూ బోధన చేయాలని గణితంలో చతుర్విధ ప్రక్రియలు వేగంగా సాధించి చెప్పే విధంగా సాధన చేయిస్తూ బోధన చేయాలని బడి ఈడు పిల్లలు ఎక్కువగా ఉన్న పాఠశాలలో నమోదు తక్కువగా ఉన్నదని ఎస్ఎంసి సభ్యుల తో గ్రామస్తులకు అవగాహన కల్పించి పాఠశాలలో ఎక్కువ మంది విద్యార్థులు చేరే విధంగా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. సర్వారాబాద్ పాఠశాలను పరిశీలిస్తూ విద్యార్థుల సామర్థ్యాలు వారి తరగతి స్థాయికి తగ్గట్టుగా ఉండడంతో ఉపాధ్యాయుని అభినందిస్తూ వీర్బల్ దివాస్ ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సందేశాన్ని వీడియో చూపిస్తూ విద్యార్థులకు తెలిపారు.



మాట్లాడుతున్న ఎంఇఒ మస్తాన్‌వలీ

స్కూల్ కాంప్లెక్స్ కేటాయింపులో అసౌకర్యం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: మండల పరిధిలోని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్ ఖాజా రహమతుల్లా స్కూల్ కాంప్లెక్స్ కేటాయింపు గురించి స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో వినయ పూర్వక అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని స్కూల్ కాంప్లెక్సుగా ఇప్పుడు కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఎఎస్‌పేట, గుడిపాడు పాఠశాలలను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ పునర్వ్యవస్థీకరణ వలన కావలి ఎడవల్లి, గుంపర్లపాడు, శ్రీ కొలను 10శాల పరిధిలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు సుదూరంగా ఉన్న గుడిపాడుకు వెళ్లాలంటే ముఖ్యంగా మహిళా టీచర్లకు తీవ్ర అసౌకర్యానికి గురయ్యే విధంగా ఉందని,ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ఉన్నతాధికారులు వీరందరికీ అందుబాటులో ఉన్నటువంటి చిరమనను కాంప్లెక్స్ గా మార్చాలని వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లికార్జున, సుబ్బయ్య, పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతి

ప్రజాశక్తి-కావలి: జనసేన పార్టీ నెల్లూరు జిల్లా పర్యవేక్షకులు, జాతీయ క్రమశిక్షణ కమిటీ చైర్మన్, ఆంధ్ర ప్రదేశ్ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ ఆదేశాల మేరకు కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్‌కు పలు సమస్యలపై వినతిపత్రం అందజేసినట్లు జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సమ్మను వెంకట సుబ్బయ్య తెలిపారు. కావలిలోని 40 వార్డుల జనసేనపార్టీఇన్చార్జిల లిస్ట్ ఇచ్చి,ప్రతి విషయంలో మా ఇన్చార్జిలను పరిగణలోకి తీసు కొని వారినిప్రజలకుఉపయోగపడే లాగా చూడాలని కోరారు.అదేవిధంగా ప్రతివార్డులను పందులు ,ఆవులు ,కుక్కలువిపరీతంగా ఉన్నాయని వాటిని అరికట్టాలని కోరారు. ఇందులో పాల్గొన్నవారు కావలి టౌను ఉపాధ్యక్షులు గాదంశెట్టి రవికుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి తోట శరణ్ కుమార్, 29వ వార్డు ఇన్‌ఛార్జ్ జానీ, 22వ వార్డు ఇన్‌ఛార్జ్ షేక్ షమ్మీ, తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

అభ్యంతరాలుంటే తెలపాలి

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: మండలంలో షెడ్యూల్ కులాల సర్వే జాబితాను మండలంలోని అన్ని సచివాలయాల నోటీసు బోర్డులో ప్రచురించడం జరిగిందని మండల ప్రజా పరిషత్ అభివద్ధి అధికారిణి పి ప్రసన్నకుమారి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సంవత్సరం జనవరి ఫిబ్రవరిలో నిర్వహించిన సర్వేలో, ప్రచురించబడిన జాబితాలోను ఏవైనా అభ్యంతరాలు ఉంటే సంబంధితగ్రామ రెవెన్యూ అధికారులకు తక్షణమే తెలియజేయాలన్నారు.

యూరియా పంపిణీ

ప్రజాశక్తి-కోవూరు: మండలంలోని అన్ని ఎరువుల దుకాణాల్లో ఎరువుల పంపిణీ వ్యవసాయ శాఖకు సంబంధించిన వీఏఏల పర్యవేక్షణలో కొనసాగుతుందని కోవూరు సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత తెలిపారు. ఈ మేరకు గురువారం కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ఇప్పటికే మండలంలో దాదాపు 80 శాతంపైగా వరి నాట్లు పూర్తయ్యాయన్నారు. ప్రస్తుతం రైతులు వ్యవసాయ శాఖ సిఫార్సు చేసిన మేరకే ఎరువులను వాడుకోవాలన్నారు. ప్రస్తుతం యూరియా అన్ని దుకాణాల్లో అందుబాటులో ఉందన్నారు. కావాల్సిన రైతులు పొలం పాస్బుక్ జెరాక్స్ కాపీని తీసుకురావాలన్నారు. మండలంలోని అన్ని ఎరువుల దుకాణాల్లో, సహకార సొసైటీల్లోనూ గ్రామ వ్యవసాయ సహాయకులను జిల్లా అధికారుల సూచనల మేరకు నియమించడం జరిగిందన్నారు. యూరియా కోసం రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, యూరియా అన్ని దుకాణాల్లో ఉందని, దీనిని దష్టిలో పెట్టుకుని రైతులు వీఏఏలకు సహకరించాలన్నారు.

పలుచోట్ల రెవెన్యూ సదస్సులు

ప్రజాశక్తి-కోవూరు::గ్రామాల్లో రైతుల ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారం కోసంప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి గ్రామ సచివాలయంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు రైతులకు ఎంతో ఉపయోగక రమని తహశీల్దార్ నిర్మలానందబాబా తెలిపారు. మండలంలోని ఇనమడుగు గ్రామ పంచాయతీలో గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సదస్సుకు హాజరైన రైతులు తమ భూములకు సంబంధించి ఏమైనా పరిష్కారం కాని సమస్యలుంటే అటువంటి వాటిని పూర్తి వివరాలతో ఒక అర్జీని నిర్ణీత సమాచారంతో ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రమీలమ్మ, ఆర్ఐ రాకేష్, మండల సర్వేయర్ రమేష్ గౌడ్, గ్రామ రెవెన్యూ అధికారి హరి, ఎంపీటీసీ సభ్యులు కళ్యాణి, గ్రామ సర్వేయర్లు ఉ న్నారు.

ప్రజాశక్తి-విడవలూరు: మండల పరిధిలోని అలాగని పాడుగ్రామంలో గురువారం తహశీల్దార్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. గ్రామ ప్రజలు వారి సమస్యలను అర్జీల రూపంలోవినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశానుసారం రెవెన్యూ సదస్సులో సమస్యలను త్వరితగతిన పరిష్కరించాల న్నారు.కార్యక్రమంలో గ్రామ ప్రజలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.


వరికుంటపాడులో సదస్స జరిగిన దృశ్యం

ప్రజాశక్తి-ఉదయగిరి :గ్రామాల లోని ప్రజల భూ సమస్యల పరిష్కారం కు ఈ రెవెన్యూ సదస్సు లతో శాశ్వత పరిష్కారం దొరుకు తుందని తహశీల్దార్ ఎం. సుభద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం మండల పరిధిలోని వెంగళరావు నగర్ లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులో అమే పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సును పంచాయతీ ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న భూ సమస్యలకు ఈ సదస్సు ద్వారా పరిష్కారం దొరుకు తుందని వివరించారు. ుపతి, ఆర్ ఐ సురేంద్ర, కార్యదర్శి విఆర్ఒ బిల్లు పాటి వెంకటేశ్వర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-దుత్తలూరు: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని దుత్తలూరు తహశీల్దార్ నాగరాజు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సోమల రేగడ సచివాలయం లో జరిగిన రెవిన్యూ గ్రామ సభలో పాల్గొన్ని అన్ని పంచా యతీ లలో జరుగు రెవెన్యూ గ్రామ సభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భూ సమస్యల పరిష్కారం కొరకు చక్కని అవకాశమని తెలిపారు.అనంతరం రైతుల వద్ద నుండి అర్జీలు స్వీకరించారు.కార్యక్రమంలో సోమల రేగడ సర్పంచ్ కృష్ణారెడ్డి, పంచాయతీ సెక్రటరీ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు: అసైన్మెంట్, సిజెఎఫ్ఎస్, వారసత్వ పొలాల పట్టాలకు సంబంధించి ధర్మవరం గ్రామ కంఠం ఆన్లైన్లో నమోదు కానందువలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వెంటనే నమోదు చేయాలని తహశీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. మండల తెలుగు యువత ముజే లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కొండాయపాలెం ,ధర్మవరం గ్రామస్తులు తహశీల్దార్ హేమంత్ కుమార్‌కు తెలిపారు. మండలంలోని కొండాయపాలెం విరువూరు గ్రామాలలో గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహిం చారు. ఈ సమావేశానికి తహశీల్దార్ హేమంత్ కుమార్ హాజర య్యారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ చెంచయ్య, విఆర్ఒ కొండా శ్రీను, మండల సర్వేర్ విష్ణు, వీఆర్వో అంథోని, టిడిపి నాయకులు పాలకొల్లు భాస్కర్ రెడ్డి, మాలెం హజరత్ రెడ్డి, మావిల్లపల్లి తిరుపతిరెడ్డి, కొనిగిపోగు వెంగయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కావలి: సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం మున్సిపల్ కార్యాలయం వద్ద తమ సమస్యలను పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు. ఈ సంద ర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి వై.కృష్ణ మోహన్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల 16 రోజుల సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రస్తుత కూటమి ప్రభుత్వం అమలు చేయాలని గత ఒప్పందాలను ఇప్పటి వరకు ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. కార్మికులకు ప్రమాద బీమా ఏడు లక్షలు, దహన సంస్క రణలకు రూ.20వేలు 62ఏళ్లకు పొడిగింపు, తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య యూనియన్ నాయకులు తురక సీనయ్య, ఒంగోలు రమేష, బిడుదల మహేష్, రాజ్యలక్ష్మి, చిన్నమ్మ కార్మికులు పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులు

నిల్వనీటిని తొలగించాలి

ప్రజాశక్తి - ఉదయగిరి

ప్రజల ఆరోగ్యం పట్ల దాతలైన ముందుకొచ్చి తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిల్వ ఉన్న నీటి కుంటలను పూడ్చాలన్ని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత రెండు నెలల నుంచి కురుస్తున్న వర్షం తో చెరువు, కుంటలను తలపిస్తూ నిలిచిన నీటిలో దోమలు నిలయంగా మార్చుకొని విష జ్వరాలకు కేరాఫ్ గా తహశీల్దార్ కార్యాలయం మారడంపై పట్టణ ప్రజలతో పాటు వివిధ రకాల పనులపై వచ్చే ప్రజలు అసౌకర్యానికి గురవుతూ అసంతప్తి వ్యక్తం చేస్తున్నారు. ఉదయం లేవగానే తహశీల్దార్ కార్యాలయం కు భూములు కొనుగోలు అమ్మకాలు జరిపేందుకు సబ్ రిజిస్టర్ వివిధ రకాల బిల్లులు కొరకు ఉప ఖజానా కార్యాలయం కు అలాగే బిఎస్ఎన్ఎల్ సేవలు ఆధార్ సమస్యల పరిష్కారం కు ఆ కార్యాలయంతో పాటు రక్షణ కొరకు పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించే వారు కాసేపు సేద తీర్చేందుకు తహశీల్దార్ కార్యాలయం ఆవరణం ఉంటారని అన్ని రకాల సంబంధించిన సేవలను వినియోగించు కునేందుకు వచ్చే ప్రజలకు ఆరోగ్యం పట్ల ఆ శాఖల అధికారులు సంబంధించిన శాఖలు పట్టించుకోవడంతో పట్టణ ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు సైతం చూస్తూ కాలవను దాటేస్తూ ఉండడం దోమల వ్యాప్తి పై కనీసం బ్లీచింగ్ కూడా చల్లించక పోవడం గమనార్హం. ఇప్పటికైనా సంబంధిత అధికారులతో సంబంధం లేకుండా దాతలైన ముందుకు వచ్చి ప్రజల ఆరోగ్యం పట్ల నిల్వ ఉన్న నీటి కుంటలను పూడ్చి ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇవ్వాలని కోరుతున్నారు. గతంలో చేసిన తప్పిదాల వల్లే నేడు తహశీల్దార్ కార్యాల యం నీటి కుంటలుగా దర్శనమిస్తుందని వాపోతున్నారు.



సోమలరేగడలో పొలం పిలుస్తోంది

ప్రజాశక్తి-దుత్తలూరు :మండలంలోని సోమల రేగడ గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి హాజరయ్యారు. అనంతరం వరి పంటను పరిశీలించి వరి పంటలో సస్యరక్షణ చర్యల గురించి రైతులకు వివరించారు.కార్యక్రమంలో డిఏఓ ఏ డి ఏ నర్సోజి, శేషగిరి, చెన్నారెడ్డి, అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి -ఆత్మకూరుఅర్బన్ :ఆత్మకూరు-సోమశిల రూట్ లో అమలు చేస్తున్న లక్కిడిప్ ద్వారా విజేతగా ఎంపికైన టీ ప్రసన్నకు గురువారం ఆత్మకూరు ఆర్టీసీ డిఎం కరిమున్నీసా ఆధ్వర్యంలో కౌన్సిలర్ దోర్నాదుల సురేష్ బాబు బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డిఎం మాట్లాడుతూ ఫస్ట్ పోర్ట్ నైట్ ఆత్మకూరు-సోమశిల రోడ్డు మార్గంలో అమలు చేస్తున్న ఈ స్కీం ద్వారా ప్రయాణీకుల లక్కిడిప్ చేసి వారికి బహుమతులు అందచేస్తున్నట్లు తెలిపారు.



ఆలయ నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-వింజమూరు: మండల పరిధిలోని వెంకటాద్రిపాలెం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆలయ నిర్మాణ పనులను ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం పనులను పరిశీలించి బీసీలు నిర్మాణంలో జరుగుతున్న ఈ ఆలయానికి తిరుమల తిరుపతి దేవస్థానం తో ఎండోమెంట్ బోర్డ్ తరపున 10 లక్షల రూపాయలు వచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు.కార్యక్రమంలో అంకెనపల్లి ఓబుల్ రెడ్డి, శంఖవరం, వెంకటాద్రిపాలెం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

ప్రజాశక్తి-సైదాపురం: మండలం లోని ఎరువుల దుకాణంలో మండల వ్యవసాయ అధికారిణి హైమావతి గురువారం ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి యూరియాను అధిక ధరలకు విక్రయిస్తే డీలర్స్ పై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు ఆధార్ కార్డు, పాసుబుక్ తీసుకొని రైతు సేవ కేంద్రాల ద్వారాగానీ పి.ఎ. సి.ఎ.స్ ద్వారా గాని రైతులు యూరియా తీసుకోవచ్చునని తెలియజేశారు.

ప్రజాశక్తి-కలిగిరి :అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని వ్యవసాయాధికారి తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో కలిగిరి, వింజమూరు మండలాల లోని రైతులకు యూరియా సక్రమమైన పద్ధతి లో సరఫరా చేయుటకు ఆదేశాలననుసరించి వ్యవసాయ సహాయకులను ఆపాయింట్ చేయడం జరిగింది.. వీరు యూరియా కావాలని వచ్చిన రైతులతో మాట్లాడి వారి పొలం, పుస్తకాలను పరిశీలించి ఒక రైతుకు ఒక ఎకరానికి ఒక యూరియా బ్యాగ్.... అలా రైతుకు ఉన్న విస్తీర్ణాన్ని బట్టి యూరియా బ్యాగులను అందజేస్తామని తెలిపారు.

క్రికెట్ టోర్నమెంట్‌ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కావలి.:కావలి నియోజకవర్గ, జలదంకి మండల క్రీడా కారులకు కావలి స్పోర్ట్స్ డెవలప్ మెంట్ ట్రస్టు ఆధ్వర్యంలో కేసిఏ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది. మొట్టమొదటిసారిగా ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించాలనే సంకల్పంతో క్రికెట్ టోర్నమెంటును జనవరి5 నుండి ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు.

పేదలకు అన్నదానం

ప్రజాశక్తి-కావలి :కావలి ముసునూరు గ్రామం నివాసులు కీర్తిశేషులు శ్రీమతి కోర్సపాటి. అనసూయమ్మ మొదటి వర్ధంతి సంద ర్భంగా గురువారం వారి కుమార్తె జి.ప్రభా రాణి సహకారంతో సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో కావలి పట్టణం పరిసరప్రాంతమైన బుడంగుంట కాలనీలో 100మంది పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా దాత కుటుంబ సభ్యులు భరత్, సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు.

పొగాకు పంట పరిశీలన

ప్రజాశక్తి-మర్రిపాడు: మండల ంలోని మర్రిపాడు, పల్లవోలు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్ర మాన్ని మండల వ్యవసాయాధికారి ఎస్ రామ మోహన్ నిర్వహిం చారు .సాగులో ఉన్న పొగాకు పంటలో పొగాకు లద్దె పురుగు, శనగ పచ్చ పురుగు ఆశించినట్లు గుర్తించారు. దీని నివారణకు ఏమామెక్టిన్ బెంజోయేట్ మందును ఒక ఎకరాకు 100 గ్రాములు వేసుకొని పిచికారి చేసుకోవాలన్నారు.

ఆట పాటలతో కూడిన విద్యను అందించాలి

ప్రజాశక్తి-కోవూరు: పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యాబుద్ధులు నేర్చుకుంటున్న విద్యార్థులకు ఆట పాటలతో కూడిన విద్యను అందించేలా అంగన్‌వాడీ కార్యకర్తలు తగు చొరవ తీసుకోవాలని కోవూరు ఐసీడీఎస్ సీడీపీఓ జ్యోతి తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో. గురువారం సెక్టార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి నెలా 10వ తేది లోగా విద్యార్థులకు సంబంధించిన బరువు, ఎత్తు తూచి ఆ వివరాలను ఆన్లైన్లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. అదేవిధంగా కేంద్రాల పరిధిలో ఉన్న బాలింతలకు గర్భవతులకు పౌష్టికాహార లోపంపై అవగాహన కల్పించేలా తగు చొరవ తీసుకోవా లన్నారు. అదేవిధంగా ప్రస్తుతం విద్యార్థులకు పీపీ 1, పీపీ2 పుస్తకాలు అందిస్తు న్నామని, వాటిని విద్యార్థులకు అందించి క్రమం తప్పకుండా వాటిని వారు సక్రమంగా వాడుకునేలా దృష్టి పెట్టాల న్నారు. అనంతరం సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలకు బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల, అంగన్వాడీ కార్యకర్తలు ఉన్నారు.


వ్యర్థాలు తొలగిస్తున్న దృశ్యం

పంట కాలువలో వ్యర్థాలు తొలగింపు

ప్రజాశక్తి-కావలి :కావలి పురపాలక సంఘ పరిధిలోని 40వ వార్డులో గుర్రం పెట్రోల్ బంక్ వద్ద ఉన్న పంటకాలువలో పేరుకున్న చెత్తను, వ్యర్థపదార్థాల ను కావలి పురపాలక సంఘ కమిషనరు జి.శ్రావణ్ కుమార్ స్వయంగా అక్కడ ఉండి శానిటేషన్, ఇంజినీరింగ్ విభాగం వారిచే తొలగింపజేశారు. నీటిపారుదల సక్రమంగా జరుగుతుందని తెలిపారు.

మామిడి రైతులకు శిక్షణ

ప్రజాశక్తి-ఉలవపాడు:ఉద్యాన శాఖ వారి ఆధ్వర్యంలో గురువారం ఉలవపాడు, భీమవరం రైతు భరోసా కేంద్రం లో మామిడి రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హార్టికల్చర్ రీసెర్చ్ స్టేషన్ దర్శి సీనియర్ సైంటిస్ట్ ఎం. రవీంద్ర పాల్గొని మాట్లాడారు. మామిడి రైతులు పూత దశలో తీసుకోవాల్సిన చర్యలు పేర్కొన్నారు. పూత మొగ్గ దశ, పిందే దశ, కాయ కోత వరకు వివిధ దేశాల్లో వచ్చే తెగుళ్ళకు ఇలాంటి మందులు పిచికారి చేయాలో సూచించారు.

క్రిస్మస్ వేడుకల్లో ఎంఎల్ఎ

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం, కప్పరాళ్ల తిప్ప గ్రామంలోని బాడన్ పేట గ్రామంలో ఉన్న తెలుగు బాప్టిస్ట్ చర్చి నందు బుధవారం రాత్రి క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యఅతిథిగా కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.